71)కన్నడగౌళ

ప॥ నన్ను నింతగా గడించి నాయమా దిగవిడువ। అన్నిటా రక్షించకపో దంతర్యామి॥

చ॥ సొమ్ము వోవేసినవాడు చుట్టిచుట్టి వీథులెల్లా। కమ్ముక వెదకీనట కన్నదాకాను।
నమ్మిన అజ్ఞానములో నన్ను బడవేసుకొని। అమ్మరో వూరకుందురా అంతర్యామి॥

చ॥ వోడబేరమాడేవాడు వొకదరి చేరిచి। కూడినయర్థము గాచుకొనీనట।
యీాడనే ప్రపంచములో నిట్టె నన్ను దరిచేర్చి। వోడక కాచుకోరాదా వోయంతర్యామి॥

చ॥ చేరి వుప్పమ్మేవాడు చిట్టు వే గనడట। వూరకే శ్రీవేంకటేశ వోపికతోడ।
అరయ నన్ను బుట్టించినట్టివాడవు నాభార-।మేరీతి నైన మోవు మిక నంతర్యామి॥